ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి
సోమవారం | 11 | మార్చి | 2024    పేజీలు: 7

## కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి



2

## విద్యార్థినిలు లక్ష్య సాధనకు
# కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ మార్చి 10(ప్రజాజ్యోతి): విద్యార్థినిలు జీవితంలో ఒక పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె జిల్లా ఎస్పీ చందనా దీప్తి, డిఐజి రవి గుప్త భార్య అంజలీ గుప్త తదితరులతో కలిసి నల్గొండ జి వి గూడెం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాల, జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ చెందిన దీప్తి, అంజలి గుప్తాలు



## మునుగోడు నియోజకవర్గం సాగునీటితో
# కళకళలాడాలి

కృష్ణ గోదావరి జలాలు అనుసంధానం కావాలి...
వర్షపు నీటిని ఒడిసి పట్టాలి...
చెరువుల్లో ఎప్పుడూ నీరు ఉండాలి...
బీడు భూములు సాగు భూములు కావాలి...
ఇదే నా లక్ష్యం... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
"లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా" ఆనంద్ మల్లిగావిడ్ ఇంజనీర్ల బృందం మునుగోడులో పర్యటన...

సంస్థాన్ నారాయణపురం, మార్చి 10, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం ఎల్లప్పుడూ సాగునీటితో కళకళలాడాలన్నదే నా లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం బెంగళూరుకు చెందిన "లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా" గా పేరుగాంచిన ఆనంద్ మల్లిగావిడ్ ఇంజనీర్ల బృందం సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలలో పర్యటించి చెరువులను పరిశీలించారు. ఇటీవల మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కరువు ఛాయలు తాండవిస్తుండడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడం, పంట పొలాలు ఎండిపోవడం వంటి

..మిగతా 2లో

## వైభవంగా ఎర్రబెల్లి జాతర దిష్టిపూజ మహోత్సవం

### ఎర్రబెల్లి గుట్టుకు చేరిన దేవరపెట్టె
### తరలివచ్చిన యాదవులు

2





2

## అక్షర పుస్తకాన్ని ఆవిష్కరించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ, సాగర్ ఎమ్మెల్యే



# వైభవంగా ఎర్రబెల్లి జాతర దిష్టిపూజ మహోత్సవం

**ఎర్రబెల్లి గుట్టుకు చేరిన దేవరపెట్టె**

**తరలివచ్చిన యాదవులు**

నిడమనూరు,మార్చి10(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర శ్రీ లింగమంతులస్వామి (ఎర్రబెల్లి) జాతర దిష్టి పూజ మహోత్సవం ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సుమారు 500 సంవత్సరాల చరిత్ర గల ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒక్కమారు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మార్చి 23నుంచి 26 వరకు జరగనున్న జాతరకు పదిహేను రోజుల ముందు ఆదివారం నాడు యాదవుల సంప్రదాయం ప్రకారం దిష్టిపూజ మహోత్సవం జరిపినట్లు ఎర్రబెల్లి గుట్ట చైర్మన్ మశిముక్కుమట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం సిరిగిరిపల్లి నుంచి ఆదివారం రాత్రి నల్లగొండ జిల్లా నిడమా నూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలోని మశిముక్కు కులస్థులైన (పెద్దగొల్ల), మన్నెం,మెంత బోయిన, మున్న, గోర్ల, బైకాను వంశస్థులు బియ్యం, పాలు,పెరుగు, నెయ్యి, కుంకుమ, కొబ్బరికాయలు, నిమ్మ కాయలు, గుగ్గిలం, మైశాచి,తల్లి, పిల్ల గొర్రెతోపాటు శ్రీ లింగ మంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మలతో ఉన్న దేవరపెట్టెతో ఊరేగింపుగా గట్టుకు బయలుదేరారు. దేవరపెట్టెను గుట్టకు పడమర వైపు ఉన్న మెట్లపై నుంచి గట్టుపైకి చేర్చి ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణం చేశారు. దిష్టిపూజకు అవసరమైన రెండు బోనాలను మున్న,మెంతబోయిన వారు తీసుకువచ్చి లింగమంతుస్వామికి సమర్పించారు. అనంతరం బైకాని వారు వాయిద్యాల నడుమ బలిహరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎర్రబెల్లి గుట్ట నూతన చైర్మన్ మశిముక్కుమట్టయ్య, మశిముక్కు, మన్నెం వారితో పాటు యాదవ్ కులస్థులు, తదితరులు, పాల్గొన్నారు.



# విద్యార్థినిలు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలు, అందుకు చేయాల్సిన కృషి, పట్టుదల, దీక్ష, పరీక్షల పట్ల ఉండే భయాలను తొలగించడం, ఏదైనా సాధించేందుకు ఏర్పాటు చేసుకోవాల్సిన లక్ష్యం, ఆదర్శంగా తీసుకోవాల్సిన ముఖ్యమైన వ్యక్తులు, తదిత అంశాలపై వారిని ప్రోత్సహించారు. జీవితంలో అనుకున్నది సాధించేందుకు 2 రకాల లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒకటి జీవిత లక్ష్యం కాగా మరొకటి పరీక్షలకు సంబంధించిన లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రీజినల్ కో–ఆర్డినేటర్ హెచ్. అరుణకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ లలితకుమారి, తహసిల్దారు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గం సాగునీటితో కళకళలాడాలి

**మొదటి పేజీ తరువాయి...**

వాటిని దృష్టిలో పెట్టుకొని బెంగళూరుకు చెందిన ఈ బృందాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా పిలిపించారు. మునుగోడు నియోజకవర్గంలో భూగర్భ జల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ పై ఈ ఇంజనీర్ల బృందం ఒక ప్రణాళికను సిద్ధం చేయడానికి అన్ని గ్రామాలలో చెరువులను పరిశీలించనున్నారు. ఆదివారం సాయంత్రం ఈ బృందంతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం మునుగోడు నియోజకవర్గం లోని చెరువులన్నింటిలో నీరు ఉండే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గోదావరి కృష్ణా జలాలను అనుసంధానం చేయడానికి కావలసిన చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి చెరువుల్లోకి నింపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశమున్న చోట చెరువులను సుందరీకరించి పర్యాటక అభివృద్ధిని సైతం చేపడతామన్నారు. ప్రస్తుతం మునుగోడు



నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న చర్లగూడెం, కిష్టరాయన్ పల్లి, లక్ష్మణపురం, ఎస్ఎల్బీసీ, దిండి ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా గోదావరి జలాలను బస్వాపురం ప్రాజెక్టు ద్వారా మునుగోడు నియోజకవర్గానికి రప్పించడానికి మరో ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు సాగు నీటి వనరులను కల్పిస్తే ఈ ప్రాంతం ఎల్లప్పుడూ పంటలతో సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. సాగునీరు అందుబాటులో ఉంటే ప్రతి ఒక్కరికి పని ఉంటుందని, ఆదాయం పెరుగుతుందని, వలసలు తగ్గుతాయి అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు అతి తక్కువ పరిహారం చెల్లించిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని అలాంటి ఇబ్బందులు ఏ రైతుకు ఉండదని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ భూములను, పరిహారాలను చెల్లించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, తాడూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కరెంటు బిక్షపతి నాయక్, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, జక్కడి చంద్రారెడ్డి, కొండ్రెడ్డి నరసింహ , చిలువేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పుస్తకాన్ని ఆవిష్కరించిన

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ, సాగర్ ఎమ్మెల్యే

నిడమనూరు,మార్చి10(ప్రజాజ్యోతి):అక్షర పుస్తకాన్ని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లు ఆవిష్కరించారు .ఆదివారం నిడమనూరు మండలం ఎర్రబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ ఉపాధ్యాయులు నిర్వహించిన ఎర్రబెల్లి పాఠశాల ప్రత్యేక సంచిక పుస్తక అక్షర ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లు హాజరై కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,అక్షర పుస్తక ఆవిష్కరణ చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు చదువుపైనే కాకుండా మీ వికాసం పైన కూడా శ్రద్ధ చూపిస్తే అది మీ ఫ్యూచర్ కి చాలా బాగుంటుందని నేను ఆశిస్తున్నాను. అదేవిధంగా ఈ పాఠశాల 70 ఏళ్ల క్రితం మొదలుపెట్టినప్పుడు దీనికి అనేకమంది దాతలు ఇక్కడ ముందుగా 5 ఎకరాలు ఇచ్చి దీనికి రామకృష్ణారెడ్డిని వారి కుటుంబ సభ్యులు ఎప్పుడు కూడా దాన్ని కొనసాగించడం వారికి వారి కుటుంబ సభ్యులకి ఎర్రబెల్లి గ్రామ ప్రజలు తరఫునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వాళ్ళ పేర్లన్నీ నేను



చెప్పలేకపోతున్నాను కాకపోతే ఈ పాఠశాల అభ్యున్నతి కోసం పాటుపడిన వారందరూ వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని తప్పకుండా వారు వంతు సహకారం అందుకోవాలని ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఉన్న నేను ప్రభుత్వం తరఫునుంచి నేను పర్సనల్ గా నేను కూడా మీకు కావాల్సిన ప్రభుత్వం తరుపున ఏవిధంగా నైనా స్కూల్ కి కూడా తప్పకుండా యాజమాన్యం నా దగ్గర రావచ్చని తెలిపారు . ఈ ప్రాంతానికి అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన వ్యక్తి కాబట్టి మీరందరూ మా వంతు సహకారం కూడా తీసుకోవాలన్నారు . అదేవిధంగా గంతంలో ఎర్రబెల్లిలో బిసి సంక్షేమ వసతి గృహం పునః ప్రారంభం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి నందికొండ రాజేశ్వరి మట్టా రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సల్వాది శంకరయ్య, నాటి ఉపాధ్యాయులు ఎర్రబెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,ఉపాధ్యాయులు కోటిరెడ్డి,గోపాల్ రెడ్డి,పాఠశాలను సహకరించిన కీర్తిశేషులు మేరెడ్డి రామకృష్ణ రెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి,కుమార్తెలునిర్మల,జ్యోతి,వనజా,కొంత మంది పాఠశాల సహాయకులు సిరిగిరి అనంత రెడ్డి,గార్లపాటి రంగారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పూర్వ విద్యార్థులు మీసాల శ్రీనివాస్, సామాల వెంకటేశ్వర్లు, సీనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులు పి వెంకటేశ్వర్లు, నిర్మల, పుట్టమధు, సూరేపల్లి నారాయణ, సాంబిరెడ్డి, పి.ఎల్లయ్య, చిత్రం ప్రసాద్, నాగేశ్వరరావు, చీలక ఆదిరెడ్డి ,బొబ్బ లింగారెడ్డి,కంపసాటి శ్రీనివాస్,కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాసులు ,పి.వెంకయ్య, మహేందర్ రెడ్డి, చెవుల నర్సయ్య,అప్పల నర్సయ్య,రామాచారి, శేషా చారి,ఎన్ జానయ్య,ఏ సైదులు,నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య యాదవ్, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ,మేరెడ్డి వెంకట్ రెడ్డి, మోసాల శ్రీను,వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఐతగోని మధు,రవి, వట్టికోటి రవి, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ,ఎర్రబెల్లి గ్రామస్థులు, నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి

**ప్రభుత్వ భూమి ఆక్రమించి**
**చెప్పులు కట్టిన తండ వాసుల**
**ఎవరికి వారే సొంత భూమిగా**
**దొరాబండను అలంకరణ**
**గత ప్రభుత్వ లో అధికారం**
**మాదేననే అహంకారంతో**
**భూమి ఆక్రమణ**
**ప్రశ్నిస్తే గ్రామస్తులపై**
**బెదిరింపులకు దిగిన వైనం**

మోతె మార్చి 10 (ప్రజాజ్యోతి): గత ప్రభుత్వంలో అధికారం మాదేననే అహంకారంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొంత మంది వ్యక్తులు ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు ప్రభుత్వ భూమిని సొంత భూమిగా అలంకరణ చేసి కబ్జా చేసిన వైనం రాంపురం తండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెల్లగా సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాంపురం తండ గ్రామ పంచాయతీ పరిధిలోని 47 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ దొరాబండ భూమిని అదే గ్రామనికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించి బండపై మట్టిని పోసి చదును చేసుకొని వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తూ సొంత భూమిలా గా వ్యహరిస్తూ హద్దు రాళ్లను సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు..దీంతో గ్రామంలోని మరికొంత మంది పూర్తిగా గుట్టను సైతం ఆక్రమించి రాశికట్ట హద్దుగా ఏర్పరిచారు . దీంతో తండాల్లో అధికారాన్ని చెలాయిస్తున్న వారే అక్రమించి ఎవరు ముట్టుకోకుండా చెప్పులు హద్దుగా పెట్టాడంతో ఏదేమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తే వారిపై గొడవలకు వస్తున్నారని ప్రజలు ఆరోపిస్తూన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి 47 ఎకరాలు గల ప్రభుత్వ భూమిని సర్వే చేసి తేల్చాలని స్థానిక అధికారి తహశీల్దార్,కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేస్తూ వేడుకున్నారు.





## గ్రామస్థుడు బాలాజీ వివరణ...

రాంపురం తండాలో 47 ఎకరాల ప్రభుత్వ భూమి దొరా బండను ఆక్రమించి దారిని సైతం ఇవ్వట్లేదని దీనిపై సర్వే చేయించి ప్రభుత్వ భూమిలో అడుగుపెట్ట కుండా చూడాలన్నారు.

# సామాజిక మహిళా విప్లవానికి స్ఫూర్తి సావిత్రి బాయి పూలే

**బిసి జెఏసి**

**128వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు**



మిర్యాలగూడ, మార్చి 10, ( ప్రజా జ్యోతి ): సామాజిక మహిళా విప్లవానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని బిసి జేఏసీ నాయకులు పేర్కొన్నారు.ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని జ్యోతిరావు పూలే భవనం వద్ద బిసి జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గుడిపాటి కోటయ్యలు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయుని, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు, కుల మతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపి, ఎన్నో అవరోధాలను, ఆటంకాలను ఎదుర్కొంటూ ముందడుగు వేసిన సృజన శీలి సావిత్రి పూలే అన్నారు.

ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాధ,అభాగ్య బిడ్డలను ఆదరించిన సామాజిక విప్లవ మాతృమూర్తి, కరువు కాలాన జోలెపట్టి విరాళాలు సేకరించి ఆదుకున్న నిబద్ధత కలిగిన మహిళ, ప్లేగు వ్యాధిగ్రస్తుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన సమాజ సేవకురాలుఆమె అని అన్నారు.

తొలి మహిళా సంఘ సంస్కర్తగా ఉపాధ్యాయురాలుగా సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య స్ఫూర్తి అని, ఆమే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే భవనాన్ని పాలకులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కొంతమంది ఈ మధ్యకాలంలో ఈ భవనాన్ని బిసి మండపముగా అని ప్రచారం చేశారని,ఇది మండపం కాదు జ్యోతిరావు పూలే భవనం కుల సంఘాలు, ఉద్యోగులు సమావేశాలు జరుపుకొనుటకు మాత్రమే ఈ భవనము అని అందరూ గమనించాలి కోరారు.

ఈ కార్యక్రమంలో కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జేఏసీ కో కన్వీనర్ జయరాజు, జిల్లా బిసి ఉద్యోగుల అధ్యక్షులు సర్నాల వెంకన్న, డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, బిసి సంఘం నాయకురాలు బంటు కవిత, బీసీ నాయకులు నల్లగంతుల నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, ఆంగోతు కురువా, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్, టి.జి.యు.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మా నాయక్, ఆంగోతు తావుర్య నాయక్, రాజేశ్వరి, మంగా తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ ఆకస్మిక మరణం బాధాకరం



తుంగతుర్తి మార్చ్ 10 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న విజయ్ కుమార్ (57) అనారోగ్యానికి గురై మరణించారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి స్వగ్రామం మోతె మండలం నామవరం గ్రామానికి చెందినవారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు. ఆయన మృతి పట్ల మండల పరిషత్ అధ్యక్షురాలు గుండ గాని కవిత రాములు గౌడ్, ఎంపీడీవో శేషు కుమార్. ఎంపీ ఓ భీమ్ సింగ్ నాయక్. తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



# గ్రామీణ క్రీడా కబడ్డీకి వన్నె తగ్గకుండా చేస్తాం

**మట్టిలో మాణిక్యాలు గ్రామీణ కబడ్డీ క్రీడాకారులు జిల్లాకు వన్నెతెచ్చిన మోస్ట్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు ఘన సన్మానం**

కోదాడ టౌన్ మార్చి 10 (ప్రజా జ్యోతి): గ్రామీణ క్రీడ కబడ్డీకి వన్నె తగ్గకుండా చూస్తామని సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి రమేష్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు బాగ్దాద్, ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి దీపక్ రెడ్డి లు అన్నారు, ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు కబడ్డీ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు మోర్తాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా మోస్ట్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు జాతీయ కబడ్డీ క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి 50 నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన సుమారు 45 మంది మోస్ట్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు 15 మంది జాతీయ కబడ్డీ క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. కబడ్డీ క్రీడలో రాణించి సూర్యాపేట జిల్లా క్రీడాకారులు కబడ్డీలో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు అన్నారు రిటైర్డ్ పిడి తాడికొండ కృష్ణారెడ్డి ,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పంది తిరపయ్య, ముస్తఫా, డాక్టర్ జానీ లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిభ గల కబడ్డీ క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా తయారు చేస్తామన్నారు కబడ్డీ క్రీడకు సీనియర్ క్రీడాకారులు చేసిన సేవను గుర్తించి జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి పెద్ద ఎత్తున సన్మానించడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటెందుకు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో దువాదపడుతుందన్నారు. జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక□



# వలిగొండ వర్తక సంగం అభివృద్ధికి కృషిచేస్తా

యాదాద్రి(వలిగొండ)మార్చి 10(ప్రజాజ్యోతి న్యూస్) : మండలకేంద్రంలోని వాణిజ్య వ్యాపార సంస్థల యజమానుల సంగం అభివృద్ధికి తన శక్తి వంచన కృషి చేస్తానని శివనాదుల రమేష్ గుప్తా అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో వ్యాపార సంస్థల యజమానులు స్థానిక దేవి శ్రీ గార్డెన్ లో సంగం సభ్యులు సమావేశం నిర్వహించి సంగం నూతన అధ్యక్షునిగా శివనాదుల రమేష్ గుప్తా, ఉపాధ్యక్షునిగా పన్నీరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బెలిద శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా చిలుముల రాం రెడ్డి, మరికొంత మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సంగం అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో యాస నర్సిరెడ్డి, గంజి నారాయణ, మొలుగు నర్సయ్య గుప్తా, ములుపోజు చంద్ర మౌళి, లింగ స్వామి, డాక్టర్ యాదగిరి, గణేష్, అమరెందర్ గుప్తా, ఎస్ కె షెరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభించి,వాటర్ క్యాన్‌లను పంపిణి చేసిన పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్

భువనగిరి మార్చ్ 10 ప్రజాజ్యోతి: భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా,ఉచిత వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి 1వ వార్డ్, 15వ వార్డ్,16వ వార్డ్, 17వవార్డ్ లలో పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉచిత వాటర్ క్యాన్ లను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ హాజరు కావడం జరిగింది.

ఈ సందర్బంగా అనిల్ మాట్లాడుతూ పేద ప్రజలకు నేను చేస్తున్న ఉచిత సేవలో భాగంగా వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ఉచితంగా వాటర్ క్యాన్ లను పంపిణి చేయడం జరిగిందని అన్నారు.

అలాగే ముఖ్య అతిధి గా హాజరైన మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా అనిల్ చేపడుతున్న పాలు ఉచిత సేవ కార్యక్రమలను ప్రజలందరరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే సేవ దృక్పధం కలిగిన అనిల్ తన వార్డు లో ఎవరైనా చనిపోయిన లేదా ఆర్ధిక ఇబ్బందులలో ఉన్న. మరియు పేద పెళ్లి లకు ఆర్ధికంగా సహాయం చేస్తూ మంచి పేరు సంపాదించారని వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా,సంతోషం గా ఉండాలని ఆ భగవంతుడిని కోరుతున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమం పోలిశెట్టి అనిల్ కుమార్.బడుగు నర్సింహా వస్తుపుల,శ్రీను చెక్క ముత్యాలు,ఎండీ మోసిన్ ఎండీ హఫీజ్.దినేష్,పత్తి, రమేష్ రాజు అభినయ్,సతీష్, సందీప్ నరేష్ బాలకృష్ణ శ్రీను సాయి,వసీమ్,బట్టు నరసింగ్ రావు.వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం 23వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణ పురవీధుల్లో స్వామి రథోత్సవం మహిళ భక్తుల ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కుడికాల భిక్షపతి ఉపాధ్యక్షులు చిక్క అశోక్ ప్రధాన కార్యదర్శి పొట్టబతిని ధనుంజయ కోశాధికారి భోగ శ్రీరాములు సహాయకార్యదర్శి ఆడేపు భావనరుషి ధర్మకర్తలు కొంగరి ఇస్తరి జనాకి రాములు కృష్ణ నల్ల నర్సమ్మ యంబ లక్ష్మీ శేఖర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య

నార్కట్ పల్లి మార్చి 10( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కినపల్లి గ్రామానికి చెందిన పూనం సత్యనారాయణ సోదరుడి కుమారుని జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట అక్కెనపల్లి (మాజీ సర్పంచ్) మాదాసు చంద్రశేఖర్, ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, అక్కినపల్లి ఎక్స్ ఎంపిటిసి



వెంకటాద్రి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ శంకర్ గౌడ్, అక్కెనపల్లి మాజీ వార్డ్ మెంబర్ నాగరాజు, సత్తయ్య ,సంపత్, రాజ్ కుమార్, మాదాసు నిర్మల, యాదిరెడ్డి, అక్బర్, శ్రీకాంత్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా ఎర్ర జాన్సన్

ఎర్ర జాన్సన్

ఆలేరు మార్చి 10 )ప్రజాజ్యోతి): బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు, సీనియర్ నాయకుడు ఎర్ర జాన్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట మండల కేంద్రంలో జరిగిన బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభ సందర్భంగా ఆయనను రాష్ట్ర అధ్యక్షునిగా అన్ని జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎర్ర



జాన్సన్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఏ ఆశయంతో బహుజన మహాసభ తీర్మానించిన ఆశలను అందరిని కూడగట్టుకొని ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు.

# గుంటి పిచ్చయ్య కళా ప్రదర్శనను అభినందించిన ఎమ్మెల్సీ సురభి వాణి దేవి

మఠంపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి పిచ్చయ్య కు హైదరాబాదు నందు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ కళావేదిక లో పిలాన్ త్రో పిక్స్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజా అధ్యక్షతన పిలాన్ తొ పిక్స్ సొసైటీవార్షికోత్సవం సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళలకు ఉమెన్ ఐకాన్ -2024 పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు కుమార్తె శాసనమండలి సభ్యురాలు సురభి వాని దేవి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య రమా దేవి ప్రదర్శించిన ఓం నమశివాయ నృత్య రూపకం పలువురి ప్రేక్షకులను అలరింపజేసింది ఫిలాన్ తో పిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ గుంటి పిచ్చయ్య చేసిన సాహిత్య




సామాజిక సాంస్కృతిక కళా రంగ విశిష్ట సేవలను గుర్తించి పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యురాలు సురభి వాణి దేవి డాక్టర్ గుంటి పిచ్చయ్య ప్రదర్శనను అభినందించి శాలువాతో మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కవి రచయిత సామాజిక వేత్త కత్తిమండ ప్రతాప్, పీలాన్ తోపిక్స్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజా, సినీ నిర్మాత మాగంటి ప్రసాద్, మునీర్, అహ్మద్ షరీఫ్, కర్నేశిరీష అలియాస్ బర్రెలక్క, తెలంగాణ కళాపరిషత్ చైర్మన్ పగిడిపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ శ్రీమతి సురభి వాణిదేవి చేతుల మీదుగా సన్మానం స్వీకరించడం అభినందనీయమని సినీ నిర్మాత మాగంటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక సాంస్కృతిక సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## సహజ వనరులను కాపాడు ఎమ్మెల్యే మందుల సామేల్





అడ్డగూడూరు 10 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామం బిక్కేరు వాగు ఇసుకను కాపాడి భూగర్భజలాలు పెంచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు ఆదివారం ఆయన తన స్వగ్రామమైన ధర్మారంలో వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి పక్కనే ఉన్న బిక్కేరు వాగులో నిర్మిస్తున్న చెక్ డ్యాం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే కావడంతో బిక్కేరు వాగు ఇసుక రవాణా ను అడ్డుకున్నాను. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ఇసుక తరలింపుతో తుంగతూర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా నన్ను గెలిపించారు. ప్రజలకు రుణపడి ఉంటూ చెక్ డాం లను పూర్తి చేయించి భూగర్భజలాలు పెంచుతామన్నారు. వరిలో మొగిపురుగుతో ఊసతిరుగుతోంది తగు మోతాదులో రైతులు పురుగు మందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల రమేష్, కత్తుల పూర్ణయ్య, చీమల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు



కొండ మల్లేపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి: సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం నాడు దేవరకొండ నియోజవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాధిరుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి వారు కేక్ కట్ చేశారు. విద్యార్థులు తోటపల్లి కిరణ్ కి బొకేలు ఇచ్చి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.





## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన -ఎమ్మెల్యే జయవీర్

నిడమనూరు,మార్చి10 (ప్రజాజ్యోతి): గత ఐదు రోజుల క్రితం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెద్దమాము వెంకన్న(40)అనారోగ్యంతో మరణించాడు . విషయం తెలుసుకొని ఆదివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఎర్రబెల్లి గ్రామానికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా కార్యకర్తల కుంటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, ఎర్రబెల్లి ఎంపిటిసి ముల్క సుగుణ శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య యాదవ్, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు, సిద్ధనూరి వెంకటేశ్వర్లు, సందీప్ రెడ్డి, పుట్టమధుసుధన్ రెడ్డి, వట్టికోటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పగడాల మధు, జక్కలలింగయ్య, జానయ్య, మశిముక్కురవి, కోటేష్, మహేష్, శంకర్, శివ, గిరి, శ్రావణ్, ముంగిజ్యోతి శివమారయ్య, చెరక శ్రీను, మేరెడ్డి వెంకట్ రెడ్డి, మోసాల శ్రీను, వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

మునుగోడు మార్చి10(ప్రజా జ్యోతి): మునుగోడు మండల పరిధి నేరటోనీగూడానికి చెందిన నేరటి మల్లేష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందున వారి స్నేహితులు ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న మునుగోడు మండల జిల్లా పరిషత్ పాఠశాల 2003-04 సంవత్సర పూర్వ విద్యార్థులు కలిసి వారితో కలిసి చదువుకున్న విద్యార్థుల కుటుంబాలలో అసువులు బాసిన కుటుంబ సభ్యులకు వీరందరూ కలిసి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నల్గొండ అంజి, పొలగోని భాస్కర్, పందుల రాజేష్, గుంటుక శాంతి కుమార్, భీమనపల్లి స్వామి, జిట్టగోని శంకర్, వట్టి కోటి వెంకన్న, జీడిమెట్ల రమేష్, పందుల నరేందర్, శంకర్, పందుల రాజు, వీరితోపాటు ఉపాధ్యాయులు రామేశ్వరీ దేవి, రేణుకా దేవిలు ఆర్థిక సహాయం అందించి ఔన్నత్యాన్ని చాటుకున్నారు.



# కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సేవలు అభినందనీయం

**మెకానికల్ అసోసియేషన్ సభ్యులకు ప్రమాద భీమా చేయించడం పట్ల కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశంసించారు.**





కొండ మల్లేపల్లి మార్చి 10 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటనలో భాగంగా రావడం జరిగింది. తమ కార్యాలయానికి విచ్చేసిన అనంతరం ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని శాలువాతో సన్మానం చేసారు. వారికి మండలంలోని పలు సమస్యల పై వినతి పత్రం సమర్పించారు, అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి సొంత ఖర్చులతో మెకానికల్ అసోసియేషన్ సభ్యులందరికి సుమారు 325 మందికి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు(ప్రమాద భీమా )అందచేయడం జరిగింది అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియ చేయడంతో వారు సంతోషం వ్యక్తం చేసారు. మెకానికల్ కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కోరగా అందుకు వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఎంపిపి రేఖా శ్రీధర్ రెడ్డి ఎంపిపి నిధులతో పాటుగా సొంత ఖర్చులతో కొండమల్లేపల్లి మండలంలో చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలియచేసారు. మండల అభివృద్ధిలో భాగంగా తమవంతు నిధులు వెచ్చించి మండల అభివృద్ధికి తొడ్పాటును అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, ఎంపిటిసి రాణి రాజు నాయక్, రామావత్ మధు నాయక్, మాజీ ఎంపిటిసి రామావత్ లాలు నాయక్, చుండూరు వెంకటేశ్వర్లు, ఎండీ ఖదీర్,తోట నరసింహ, జితేందర్,జేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఉట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి మార్చి 10 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు భవనల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా బొడిగే అశోక్ గౌడ్

మునుగోడు మార్చి10(ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నూతన కార్యవర్గంలో బీజేపి జిల్లా కార్యదర్శిగా మునుగోడు మండలానికి చెందిన బొడిగే అశోక్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బీజేవైఎం సభ్యులుగా,మండల అధ్యక్షుడుగా,జిల్లా కార్యవర్గ



సభ్యులుగా,పార్టీ గతంలో అవకాసం ఇవ్వడం జరిగింది.పార్టీ అభివృద్ధి కోసం తన వంతు భాద్యత నిర్వహిస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులకు మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## దశల వారీగా గొలుసు కట్టు చెరువుల అభివృద్ధి

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ మార్చి 10 ( ప్రజా జ్యోతి ) గొలుసు కట్టు చెరువులన్నింటినీ దశలవారీగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం, చౌటుప్పల్ చెరువులను ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి బెంగళూరుకు చెందిన ఆనంద్ మల్లింగం నిపుణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి కృషి చేస్తూ సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా చెరువులకు మళ్లించి చెరువులను నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, పబ్బు రాజు గౌడ్,ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్, కోయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మొగుదల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందినప్పుడే వికసిప్ భారత్ లక్ష్యం నెరవేరుతుంది



మునగాల మార్చి 10(ప్రజా జ్యోతి):-పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు అందినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని సామాజిక కార్యకర్త సీనియర్ జర్నలిస్టు గంధం సైదులు అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి వికసిప్ సంపర్క్ కేంద్రం నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఉద్దేశాన్ని, సూచనలు సందేశ రూపంలో పంపాలని దీనిని నేరుగా ప్రధానమంత్రి చూస్తారని ప్రధానమంత్రి కార్యాలయం నుంచి మెసేజ్ వచ్చింది. ఈ సందర్భంగా సూచన తెలియజేస్తూ పేదల కోసం చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలు హర్షణయం. ఆచరణలో కేంద్రం అందించే పథకాలలో బ్యాంకర్లు ఇతర సంస్థలు నుంచి ఇబ్బందులు లేకుండా ప్రతి దరఖాస్తు చేసుకున్న పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వ శాఖల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి. ఎంతోమంది నిరుపేదలు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు తెలియక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని అన్నారు. ఫలితంగా పేదవారు పేదవారి లాగే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్షేత్రస్థాయిలో ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ధనిక వర్గాలకు పథకాలు వర్తించకుండా పేద, మధ్యతరగతి వారికి నేరుగా అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామస్థాయిలో రాజకీయ నాయకులు ఈ పథకాలను వారి అనుచరులు, బంధువులకు వర్తింప చేసుకుంటున్నారని.. పారదర్శకంగా క్షేత్రస్థాయిలో నిజమైన పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నప్పుడే ఈ దేశం కలలుగన్న వికసిత భారత్ సాధ్యమవుతుందని అన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రవేశపెట్టే పథకాలు ప్రచార లోపంతో నిర్వీర్యమై పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తన అభిప్రాయాన్ని స్వీకరించి పేదోడికి పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తన అభిప్రాయం అడగడం కృతజ్ఞతలు తెలుపుకుంటూన్నాను.

## మరణించిన వ్యక్తి యొక్క నేత్రాలు దానం

లిమునగాల మార్చి 10 (ప్రజా జ్యోతి): తాము మరణించిన అవయవదానంతో మరొకరి శరీరంలో జీవిస్తామంటూ అనేక మంది నేత్ర, అవయవదానంతో మరి కొందరి జీవితాల్లో వెలుగులు ప్రసాధిస్తామని చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ముందస్తుగానే అవయవ దానానికి హామీ ఇస్తున్నారు. పుట్టెడు దుఃఖంలోనూ సమజాహితం కోరి మరణించిన తమవారి అవయవాలను దానం చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారు. అదే కోవలో మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన పొలిశెట్టి రాజ్యలక్ష్మి (84) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా వారి కుమారులు తమ తల్లి మరణించినా గాని తమ తల్లి అవయవాలు మరో నలుగురికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఖమ్మం నేత్రనిధి వారికి నేత్రాలను దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పలువురు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పోలిశెట్టి నాగేశ్వరరావు,యాదగిరి, గ్రామ పెద్దలు ఏనుగుల నాగేశ్వరరావు, ఓరుగంటి రవి, జయప్రకాష్, వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు ఏజీపీ సందీప్‌కు ఘన సన్మానం

హుజూర్ నగర్ మార్చి 10(ప్రజా జ్యోతి): ఇటీవల హైకోర్టు ఏజీపీగా నూతన బాధ్యతలు స్వీకరించిన లచ్చి మల్ల సందీప్ ని ఆదివారం వారి నివాసంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు సభ్యులు మాట్లాడుతూ సందీప్ భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని, ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగే లా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోల్లపూడి శ్రీనాథ్ చంటి సూర్యాపేట జిల్లా మాల మహానాడు నాయకులు, మామిడి వసంత, జడ సుధాకర్, మామిడి అశోక్, కోల్లపూడి శ్యామ్, లచ్చి మల్ల హరీష్, కోల్లపూడి అరుణామణి, దగ్గుపాటి సబిత, దగ్గుపాటి కవిత, కో ల్లపూడి చందు, విజయ కుమారి, అబ్రహం, వెంకటేష్, దగ్గుపాటి బాబురావు మహానాడు పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

మునగాల మార్చి 10 (ప్రజా జ్యోతి): గత నెల 28న తేదీన మోతె మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గాయాలపాలైన విజయ రాఘవపురం. రేపాల గ్రామాలకు చెందిన వారి కుటుంబీకులకు. ఆదివారం మండల పరిధిలోని విజయరామపురం గ్రామంలో గల గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత కలనల్ గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంఘ సభ్యుల నుంచి సేకరించిన లక్ష 26 వేల రూపాయల విరాళాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందజేసినట్లు తెలిపారు. తమను ఆదర్శంగా తీసుకొని పలువురు దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం త్వరగా మృతి చెందిన వారికి గాయాలైన వారికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా శత గాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. తొలుత మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మోహన్, సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు గుండు నరసయ్య. ఆర్థిక కార్యదర్శి దయాకర్. పోతురాజు నరసయ్య. సీనియర్ నాయకులు సుంకర పిచ్చయ్య. బాధిత కుటుంబం సభ్యులు గ్రామస్తులు .సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 11న జరిగే చేనేత కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం, మార్చి 10, (ప్రజాజ్యోతి) : చేనేత కార్మికుల సమస్యలపై ఈ నెల 11న హైదరాబాదులోని టెస్కో కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి వెంకటేశం అన్నారు. ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో గాంధీ చిత్రపటానికి చేనేత కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్ల వివక్షతను ప్రదర్శిస్తున్నాయన్నారు. గత ఐదు నెలలుగా కార్మికులు నేసిన బట్టలను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. చేనేత కార్మికులకు రావలసిన రాయితీలను




ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూలు రంగులు ఇతర రసాయనాలపై కేంద్ర ప్రభుత్వం వేసే జీఎస్టీ పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నాలు చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు అందే రామచందర్, గౌరవాధ్యక్షుడు చెరుపల్లి కృష్ణయ్య ,ఉపాధ్యక్షుడు అశోక్, కార్యదర్శి నామ స్వామి, భామల శ్రీనివాస్, వర్గాల యాదగిరి, సింగం భాస్కర్, చేపూరి నరేష్, మండల కిరణ్, సంఘపు శ్రీనివాస్ ,నామని నరసింహ, సూరపల్లి శివశంకర్, ఘోష్కే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి**

నల్లగొండ మార్చి 10(ప్రజాజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా మంత్రి దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి సాయిబాబా ఆలయానికి దర్శనానికి రాగా, ఆలయ చైర్మన్ మంచి





కంటి ధనుంజయ్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం రామయ్య పాదాల సాక్షిగా ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నామన్నారు. పేదవారికి ఆర్థిక సహాయం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, పేదవారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి, మంత్రులందరూ 24 గంటలు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం, డిండి ప్రాజెక్టులను 3 సంవత్సరాల్లో పూర్తి చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కడ పంచాయతీ రోడ్డు ఉన్న దానిని రోడ్లు మరియు భవనాల రోడ్డుగా మార్చి ప్రతి తండాకు గ్రామానికి రోడ్లు వేయించే బాధ్యత తనదని అన్నారు. ఈ ప్రాంత అడవి బిడ్డలకు ఎంత చేసినా తక్కువేనని మంత్రి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో 2 కిలోమీటర్ల మేర హైదరాబాద్ – నాగార్జునసాగర్ రహదారిని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో టు వే లైన్ నుండి ఫోర్ వే లైన్ గా వెడల్పు చేసి పటిష్టపరిచే పనుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి దేవరకొండ పట్టణంలో గుట్ట పైన వెలసిన నిర్మాణంలో ఉన్న గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు, జరుగుతున్న తీరును పరిశీలించారు. పనుల నిర్మాణం, గుట్ట పైకి రహదారి, ఆలయ అభివృద్ధి కి సంబంధించిన విషయాలను ఆలయ కమిటీ మెంబర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా, గుట్టపైకి రహదారి మంజూరు తో పాటు, ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తానని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి డిండి క్రాస్ రోడ్ లో దేవరకొండ మండలం మైనంపల్లి నుండి డిండి క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు మరియు పటిష్టపరిచే 14 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రోడ్లు మరియు భవనాల శాఖ ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంట విద్యార్థినిలకు రోటరీ క్లబ్ సైకిళ్ల బహుకరణ




రాజాపేట, మార్చి 10 (ప్రజా జ్యోతి ) రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఐకన్స్ వారీ అధ్వర్యంలో ఎంపోరింగ్ గర్ల్ స్టూడెంట్స్ విత్ బైసైకిల్ లో భాగంగా ఆదివారం రాజాపేట మండలం పాముకుంట గ్రామం లో పేద విద్యార్థినులకు సైకిల్ బహూకరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సమ్యూల్ మాట్లాడుతూ మా క్లబ్ తరుపున ప్రతి సంవత్సరం వివిధ గ్రామాలలో నిరుపేద విద్యార్థినులకు సైకిల్స్, బుక్స్, తదితర వస్తువులు అందించడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం పాముకుంట గ్రామం లో అందించడం చాల సంతోషం గా ఉందని , ఈవే కాకుండా క్లబ్ అధ్వర్యంలో కెరియర్ కౌన్సిలింగ్, మరియు హెల్త్ అవేర్నెస్, సెల్ఫ్ డిఫెన్స్ లో కూడ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు అలెక్స్ గంట, పర్ల్ గంట, అనిల్ కనపర్తి, రత్న సమ్యూల్, పాస్టర్ విన్సెంట్, మరియు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లదండ్రులు పాల్గోన్నారు.

## కామ్రేడ్ కడారి పర్వతాలుకు విప్లవ జోహార్లు



రాజాపేట, మార్చి 10 (ప్రజా జ్యోతి)అమలి కార్మికుడు పర్వతాలుకు ఆదివారం కడ సారి వీడ్కోలు నిర్వహించారు.

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కడారి పర్వతాలు, గత పది సంవత్సరాలుగా రాజపేట మండల కేంద్రంలో హమాలీ వృత్తిని కొనసాగిస్తున్నాడు. మార్చ్ 9 న, ప్రమాదవ శాత్తు చెట్టుపై పడి మృతి చెందగా కామ్రేడ్ పర్వతాలు ఐ ఎఫ్ టి యు కు అనుబంధంగా ఉన్న హమాలీ యూనియన్ లో క్రియాశీలక పాత్ర ను పోషించాడని ఐ ఎఫ్ టి యు, హమాలీ యూనియన్ ఇచ్చిన ప్రతి కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొన్నాడన్నారు.హమాలీ వృత్తిని ఎంతో బాధ్యతగా బావించి, పట్టుదలతో స్వీకరించే వాడని, అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరి మన్ననలను పొందాడని గుర్తు చేసుకున్నారు. మార్చ్ 10 న,పారుపల్లి లో అంత్యక్రియలు జరిగగా ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, బీ సీ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్, శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, ఎమ్మ బాలరాజు, బండి సిద్దులు, కొజిగ వీరయ్యఎర్రగోకుల రంజిత్,బుగ్గ కొమురయ్య,మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, ఉపాధ్యక్షులు బర్మ బాబు, తమ్మడి అంజయ్య,పాకాల నరేష్, చిర బోయిన కొమురయ్య, కొలిపాక బాలయ్య,బోళ్ళ శ్రీశైలం,రంగ కనకయ్య,గజం కిష్టయ్య, ఓరుగంటి మైసయ్య,మేక ఉపేందర్,దోమల అంజి, దొంతి సురేష్ తదితరులు కామ్రేడ్ కడారి పర్వతాలు మృత దేహం పై ఎర్ర వస్త్రం పరిచి, పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.

## మహిళలు హక్కుల కోసం పోరాడాలి

**ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపు**

సంస్థాన్ నారాయణపురం, మార్చి 10, (ప్రజాజ్యోతి) : మహిళలు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఆదివారం లో మహిళా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో పోరాటం లేనిదే ఏ హక్కులు సాధ్యం కాలేదు అన్నారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో లాగే రాజకీయరంగంలోనూ ముందుండాలని కోరారు. తమ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాల్సిందేనని వివరించారు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత, దోనూరి నిర్మల కేశిరెడ్డి జయమ్మ, , నడికుడి శైలజ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం సొరంగమార్గం డిండి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తాం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ మార్చి 10(ప్రజాజ్యోతి): శ్రీశైలం సొరంగమార్గం డిండి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం దేవరకొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను నిర్మిస్తామని తెలిపారు. డిండి క్రాస్ రోడ్ నుండి మైనంపల్లి వరకు 14 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు తో పాటు, మరో 40 కోట్ల రూపాయలతో రోడ్ల బాగు చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. నల్గొండ నుండి కొల్లాపూర్ వరకు వయా మల్లేపల్లి, దేవరకొండ, కల్వకుర్తి, మీదుగా జాతీయ రహదారిగా మార్చాలని కేంద్ర రవాణా శాఖ మంత్రిని, ప్రధానమంత్రిని కోరామని, త్వరలోనే ఈ రోడ్డు ను ప్రారంభిస్తామని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే పాలమూరు, నల్గొండ జిల్లాలకు కరువు ఉండేది కాదన్నారు. ఎన్ని వేల కోట్లైనా సరే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ప్రాజెక్టు లను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోటా కంటే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

దేవరకొండతో పాటు, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలను నిర్మిస్తామన్నారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట మార్చి 10 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మొగిలి సత్తమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జాల



మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గంధ మల్ల నరసింహులు, మాజీ సర్పంచి ఇస్తారి, మొగిలి వెంకటయ్య, కొన్యాల మల్లారెడ్డి, కొన్యాల నరసింహారెడ్డి, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, గజం నరసింహులు, ఠాకూర్ బీకాం సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ను పలువురు అభినందించారు.



# కోదాడ ప్రజలు అందరు కూడ మంచినీరు (వాటర్ ) తక్కువగా వాడండి

కోదాడ రూరల్ మార్చి 10 (ప్రజా జ్యోతి): పైప్ లతో ఇంటి ముందు రాంపు లు కడగవద్దు బకెట్ వాటర్ తో కడగండి వాషింగ్ మెషిన్ లో బట్టలు కూడ వాష్ చేయకండి దీని వల్ల చాలా వాటర్ వేస్ట్ అహుతున్నది వీలు అయినంత వరకు బకెట్ లో వాష్ చేయండి వంటి ఇంట్లో కూరగాయలు బియ్యం కడిగిన వాటర్ ని చెట్లకి పోయండి నిన్న మొన్న పేపర్ లో మెసేజలు చుడండి ఇప్పుడే వాటర్ చాల తక్కువ ఉన్నది ఏప్రిల్ మే లో చాల కష్టం అంటున్నారు కాబట్టి మనం ఇప్పటి నుంచి జగ్రత్త గా పొదుపుగా వాడుకుందాం ( బెంగుళూరు లో అపార్ట్మెంట్ లో వాటర్ సరిగా లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు అని స్విమ్మింగ్ పూల్స్ కుడా వాడవద్దు అని చెపుతున్నారు )మన దగ్గర కూడ ట్యాంకర్ బుక్ చేసిన 3/4 డేస్ వరకు రావడం కష్టం గా ఉన్నది అంటే బుకింగ్ చాల ఎక్కువ ఉండడం వల్ల 3/4 డేస్ పడుతున్నది అందుకే అందరం పొదుపుగా జాగ్రత్త గా వాడుకుందాం ముందు తరాల వాళ్ళకి సహాయం చేద్దాం ..ఇట్లు కోదాడ పురపాలక శాఖ కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ సామినేని ప్రమీల.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ మార్చి 10 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవాలమ్మ నాగారం లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్త అధ్యక్షతన ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా పందుల నగేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బొడిగె మల్లేష్,ఉపాధ్యక్షులుగా బూసిరెడ్డి మహేందర్ రెడ్డి, కొండ గణేష్, ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల రామ చారి, కార్యదర్శిగా బొమ్మ లింగస్వామి,కోశాధికారిగా పెంబళ్ళ



యాదయ్య, సంస్కృతిక కార్యదర్శిగా చింతల గణేష్, కార్యవర్గ సభ్యులు గా వద్దే పల్లి బుచ్చయ్య, బొమ్మ మల్లేష్, అత్తపురం రాజు రెడ్డి,సుంకరి మహేష్,గుడెట్టి మల్లేష్,పులిగిల్ల లక్ష్మణ్, సిలివేరు సురేష్, కానుగు యాదయ్య, పెండ్యాల గోపి,సోమా శ్రీను,దేవలపల్లి విజయ్ కుమార్, కానుగుల గణేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సురుగు శ్రీనివాస్ గౌడ్, జక్కు యది రెడ్డి, రాసాల జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేస్తున్న నేత కార్మికులు

రాజపేట మార్చి 10 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్టానికి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్య సంస్థ( ఐఐటిహెచ్ )ను మంజూరు చేయగా అట్టి ఇన్స్టిట్యూట్ ని ఆలేరు నియోజకవర్గంలో నిర్మించినట్లైతే చేనేత రంగం అభివృద్ధి జరగడం తో పాటు మెరుగైన టెక్నాలజీ, అందుబాటులో రాగలదని,చేనేత వృత్తి మీద ఉపాధి పొందుతున్న పద్మశాలియులు ఎంతో అభివృద్ధి చెందుతారని ఆలేరు నియోజకవర్గంలో ఉండే పద్మశాలి యువతకు అందుబాటులో ఉండాలనే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని కలిసి రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల నాగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,చిన్న పోశయ్య,బల్ల మహేష్,బల్ల హరీష్,గోలి కిరణ్,బొమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ**

భువనగిరి,మార్చ్ 10 (ప్రజాజ్యోతి) : భువనగిరిలో యువజనకాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి,ఆదేశానుసారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్,ఎగ్జిక్యూటివ్ సమావేశం భువనగిరి నియోజ కవర్గం అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ హాజరై మాట్లాడుతూ,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు యువజన తీసుకెళ్లాలని,పార్లమెంటు ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని.కార్యకర్తలకు కోరారు.గతంలో యువజన కాంగ్రెస్,శాసన సభ ఎన్నికల్లో భువనగిరి,నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాగైతే,కష్టపడి భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారో అదేవిధంగా మళ్ళీ కష్టపడి,పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ తేవాలని కోరడం జరిగింది. అనంతరం గడప గడపకు యువజన,కాంగ్రెస్ పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి,ఎనగండ్ల సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రవి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు సందీప్,అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు,మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

